క్లుప్తంగా

జగనన్న ఇళ్ల నిర్మాణాల పరిశీలన

సాక్షి, భీమవరం: భీమవరం శివారు విస్సాకోడేరు లేఅవుట్‌లో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను ఆర్డీఓ కె.శ్రీనివాసులురాజు శనివారం పరిశీలించారు. నిర్మాణ సామగ్రిని నాణ్యతపై ఆరా తీశారు. పేదలకు ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇళ్లు నిర్మిస్తోన్న తారకరామ కన్‌స్ట్రక్షన్ అధినేత పళ్ల తారకరామ్‌కు సూచించారు. ఆర్డీఓ వెంట మునిసిపల్ కమిషనర్ ఎం.శ్యామల, హౌసింగ్ పీడీ సి.ఆనందకుమార్, పళ్ల ఏసుబాబు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

సాక్షి, భీమవరం: ఉద్యోగులంతా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని భీమవరం సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి అన్నారు. శనివారం పట్టణంలోని న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. అప్పలస్వామి మాట్లాడుతూ పని ఒత్తిడి కారణంగా ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తున్న ఉద్యోగుల కోసం ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా బీపీ, షుగర్ లెవెల్స్, హిమోగ్లోబిన్ శాతం వంటివి తెలుసుకొనే అవకాశం ఉంటుందని చెప్పారు. అవసరమైనవారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వెంకటరమణరావు, కార్యదర్శి పి.రమేశ్‌బాబు న్యాయవాదులు పాల్గొన్నారు.

సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం

కాళ్ల: గ్రామంలోని శివారు ప్రాంతాల ప్రజలకు సైతం సురక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పెదఅమీరం సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు తెలిపారు. సుమారు రూ.10 లక్షలతో చేపట్టిన నాలుగు ఫిల్టర్ బెడ్స్ క్లీనింగ్ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు సూచనలతో గ్రామంలో తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళికతో అమలు చేస్తున్నామని వివరించారు.

చెక్ పోస్టుల అభివృద్ధికి చర్యలు

కాళ్ల/ఆకివీడు: ఆకివీడు మార్కెట్ యార్డ్ పరిధిలోని గ్రామాల రైతులకు ఏఎంసీ ద్వారా సేవలందించేందుకు కృషి చేస్తున్నామని ఆకివీడు ఏఎంసీ చైర్‌పర్సన్ షేక్ రసూల్ బీబీ హుస్సేన్ తెలిపారు. ఆకివీడు మార్కెట్ యార్డు పరిధిలో సీసలి, అజ్జమూరు గ్రామ పరిధిలో ఉన్న చెక్ పోస్టును శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఎంసీ పరిధిలో సీసలి గ్రామంలో ఉన్న చెక్ పోస్ట్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ హుస్సేన్, సెక్రటరీ డీసీహెచ్ సుబ్బారావు, సూపర్‌వైజర్ బీవీ.రామకృష్ణ, ఉన్నారు.

విశ్వజనని ప్రతాప్ రాజు చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు

పాలకోడేరు: అభ్యుదయ వాది పిన్నమ్మ రాజు ప్రతాప్ రాజు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత పిన్నమరాజు పృథ్వీరాజు, భారతి దేవి విస్సాకోడేరులో విశ్వ జనని ప్రతాప్ రాజు చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేశారు. ఈ ట్రస్ట్ నుఈ ట్రస్ట్‌ను వసుధ ఫౌండేషన్ కన్వీనర్, రిటైర్డ్ డీఈఓ ఇందుకూరి ప్రసాద్ రాజు ప్రారంభించారు. ప్రతాప్ రాజు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మెషీన్ల శిక్షణ కేంద్రాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం ప్రారంభించారు. గొరగనమూడి మాజీ సర్పంచ్ చెల్లబోయిన పాపారావు, శ్రీరామరాజు, గాదిరాజు రంగరాజు, సీపీఎం నేతలు జేఎన్వీగోపాలన్, గాదిరాజు సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆలయాల మూసివేత

భీమవరం (ప్రకాశంచౌక్): శనివారం రాత్రి పాక్షిక చంద్రగ్రహణం కారణంగా పలు ఆలయాలు మూసివేశారు. ప్రముఖ క్షేత్రాలయిన పంచారామక్షేత్రం ఉమా సోమేశ్వరజనార్దన స్వామి, మావుళ్లమ్మవారి దేవస్థానాలు, తదితర ఆలయాలను శనివారం మధ్యాహ్నం చి మూసివేశారు. ఆదివారం ఉదయం తిరిగి ఆలయాల్లో పునఃదర్శనం భక్తులకు కల్పిస్తారు.

సామాజిక విప్లవం తెచ్చిన వైఎస్సార్ సీపీ

సాక్షి, భీమవరం: రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక విప్లవం తెచ్చారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు అండగా నిలిచారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. శనివారం భీమవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బడుగులకు రాజ్యాధికారంలో భాగంపంచిన ఘనత జగన్‌కే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో పెత్తదార్లు పక్కన చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పనిచేస్తుంటే బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచింది వైఎస్సార్ సీపీ అని చెప్పారు. పేదలకు ఇంగ్లిషు మీడియం విద్యను అడ్డుకోవాలని ప్రయత్నించిన ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీలను ప్రజల్లో గుర్తించుకుని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని మంగరాజు వివరించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించి జగన్ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. సమావేశంలో మాలమహానాడు నాయకులు వి.సునీల్, టి.ప్రేమ్, బి.సందీప్, సీహెచ్ గోపి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిహ్నంగా భీమవరం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



రోడ్డు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ శ్రీనివాస్



ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

భీమవరం (ప్రకాశంచౌక్): అభివృద్ధి అంటేనే భీమవరం నియోజకవర్గం గుర్తుకొచ్చే విధంగా పనిచేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రూ.1.05 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 34వ వార్డులో రూ.38 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు, రూ.20.50 లక్షలతో సీత టవర్స్ ఎదురు రోడ్డు నుంచి గోపీకృష్ణ టవర్స్, ఎస్ఆర్‌కేఆర్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.37.50 లక్షలతో గోపీకృష్ణ టవర్స్ నుంచి రాయలం వరకు నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. 38వ వార్డులో రూ.11.50 లక్షలతో ఆర్సీసీ క్రాస్ పైపులైన్ నిర్మాణానికి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డు, శివారు ప్రాంతాల్లోనూ సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తున్నట్టు చెప్పారు. ప్రజల అవసరాలను పరిగణలోకి తీసుకుని అభివృద్ధి పనులను చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరి చర్ల విజయ నరసింహరాజు, కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, గాదిరాజు సుబ్రమణ్య రాజు, చెన్ను చంటి, అడపా బాబ్జి, గూడూరి ఉమాబాల, కొప్పర్తి జనార్దన్, ముదునూరు సుబ్బరాజు, పిప్పళ్ల నాని, ఏఎస్ రాజు, చిగురుపాటి సందీప్, ముత్యాల బుజ్జి, పద్మలయ్య రామకృష్ణంరాజు, సాంబ్రాణి నరేష్, గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోన, రేవూరి గోగురాజు, బొర్రా వాసు, వాకా ఉదయ్, నిమ్మల బాలసుబ్రహ్మణ్యం, అడబాల పవన్, రామాయణం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లోనే భవిష్యత్తు

భీమవరం (ప్రకాశంచౌక్): విద్యార్థుల చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 34 వార్డులో శనివారం నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యంగా యువత, విద్యార్థులను ప్రోత్సహించి వారికి బంగారు భవిష్యత్తు కల్పించడానికి అనేక చర్యలు తీసుకున్నారని చెప్పారు. పిల్లలు బాగా చదివి ఉన్నత అవకాశాలను అందుకోవాలంటే ఖచ్చితంగా ఇంగ్లిష్ భాషపై పట్టు ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిషు భాషను ప్రవేశ పెట్టారని వివరించారు. పిల్లల చదువుల భారం తల్లిదండ్రులపై పడకుండా అమ్మఒడి పథకం అమలు చేస్తోన్న ఘనత దేశంలో మన సీఎం జగన్‌కు మాత్రమే దక్కిందని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని సక్రమంగా అమలు చేయడంతో పాటుగా జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, జగనన్న విద్యాకానుక లాంటి అనేక పథకాలను విద్యార్థుల కోసం సీఎం జగన్ అమలు చేస్తున్నారని వివరించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించారని తెలిపారు. ప్రతి విద్యార్థీ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి అనుకున్న లక్ష్యాలను సాధించి కుటుంబానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.

5న చిత్రలేఖన పోటీలు



చిత్రలేఖన పోటీల కరపత్రం విడుదల చేసిన దృశ్యం

సాక్షి, భీమవరం: బాలోత్సవం పిల్లల సంబరాల్లో భాగంగా అడవి బాపిరాజు సార్మక చిత్రలేఖన పోటీలను నవంబర్ 5న వసుధ ఫౌండేషన్, డ్రాయింగ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు వసుధఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం బాలోత్సవం కరపత్రాన్ని ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణంరాజు విడుదల చేసి మాట్లాడారు. భీమవరం చింతలపాటి బాపిరాజు హైస్కూల్లో వచ్చేనెల 5న మధ్యాహ్నం 2 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. సబ్ జూనియర్స్‌కు ప్రకృతి దృశ్యం, జూనియర్స్‌కు మన పండుగలు, సీనియర్స్‌కు పర్యావరణ పరిరక్షణకు మన బాధ్యత అనే అంశాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పి.సీతారామరాజు, మానుకొండ రాజేంద్రబాబు, డి.ఏసుబాబు, జీఆర్‌కే రాజు, ఎ.రామశేషు, జి.రామకృష్ణంరాజు, రేపాక వెంకన్నబాబు, ఆచారి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ వైద్యం అందించడమే లక్ష్యం



భీమవరం (ప్రకాశంచౌక్): 10వ వార్డులో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష క్యాంపు



భీమవరం అర్బన్: వెంపలో మెడికల్ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ, నాయకులు

భీమవరం (ప్రకాశంచౌక్): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడికీ స్థానికంగా వైద్యం అందించాలన్న ధ్యేయంతో ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల అన్నారు. 10వ వార్డులో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. సురక్ష క్యాంపులకు స్పెషలిస్ట్ వైద్యులను తీసుకొచ్చి పేదలకు వైద్య సేవలు అందించడం చాలా గొప్పవిషయమని అన్నారు. జగనన్న సురక్ష క్యాంపులను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఏ సంక్షేమ పథకం వచ్చినా భీమవరం నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగడానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష క్యాంపులో ఐసీడీఎస్ వారు ఏర్పాటు చేసిన పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జేసీఎస్ నాయకులు చెల్లబోయిన సూర్యప్రకాష్, మాజీ కౌన్సిలర్స్ కానుబోయిన వెంకటరమణ, పాలవెల్లి మంగ, వేండ్ర విజయదుర్గ, అల్లూరి నాగవల్లి, నందమూరి ఆంజనేయులు, బలే ఏసుబాబు, వార్డు కన్వీనర్లు బొత్స ధర్మా, సోమాదుల పైడిరాజు, బుద్ధరాజు రామకృష్ణ వర్మ, తోట శంకరం, కడలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు పరిరక్షించుకోవాలని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం వెంప గ్రామంలో శనివారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ విజయ నరసింహరాజు ప్రారంభించి మాట్లాడారు. పని ఒత్తిడిలో చిన్నపాటి అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకోవడమే కాకుండా చివరిలో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తూ వేలకు వేల రూపాయలు ఖర్చు పెడుతున్నారని చెప్పారు. ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనైనా చేయవచ్చన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికీ ఉచితంగా వైద్యం అందిస్తూ ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.వెంకటలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి కృష్ణంరాజు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ కలిదిండి మురళీకృష్ణంరాజు, సర్పంచ్ ఇంజేటి రాజేశ్వరి, సానబోయిన సత్యనారాయణ, కార్యదర్శి జి.కృష్ణమోహన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మ మండల దీక్ష ప్రారంభం



మావుళ్లమ్మ మండల దీక్ష స్వీకరించిన భక్తులు

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక శ్రీమావుళ్లమ్మవారి మండల దీక్షధారణ పౌర్ణమి సందర్భంగా సంప్రదాయబద్ధంగా ప్రారంభమైంది. శనివారం ఉదయం 5.15 నిమిషాలకు సుమారు 90 మంది భక్తులు అమ్మవారి మాలధరించారు. ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను మాలధారణ చేశారు. మండల దీక్ష 41 రోజులపాటు ఉంటుందని ఆలయ ఈఓ యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు. నవంబర్ 17న అర్ధమండలి దీక్ష, 27న పాదమండల దీక్ష, డిసెంబర్ 7న దీక్ష విరమణ, మహా పూర్ణాహుతి ఉంతుందని వివరించారు. ఏటా ఆశ్వయుజ పౌర్ణమి నుంచి మాలధారణ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, సభ్యులు మావూరి సుందరరావు, ముత్యాలరావు, చెల్లంకి గిరి, రామాయణం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గొల్లవానితిప్పలో వేగంగా అభివృద్ధి పనులు



గొంది వెళ్లే రోడ్డు నిర్మిస్తున్న దృశ్యం



జగనన్న కాలనీకి వెళ్లే రోడ్డు నిర్మిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. గొల్లవానితిప్ప – గొంది గ్రామానికి వెళ్లే రోడ్డు ధ్వంసం కావడంతో రూ.కోటీ నాలుగు లక్షలతో రోడ్డును, 18 ఎకరాల్లోని జగనన్న కాలనీకి వెళ్లే రోడ్డును రూ.21.90 లక్షలతో రాళ్లు, గ్రావెల్, తారుతో అభివృద్ధి చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిల్లే వెంకటేష్, ఉప సర్పంచ్ బుద్ధాల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్తే వెంటనే పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఓహెచ్ఆర్ ట్యాంకు, జగనన్న కాలనీలకు విద్యుత్ లైన్, తాగునీటి వసతి కల్పిస్తున్నారని తెలిపారు. ఆయనకు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

ఖాదీ మహోత్సవ్ విజేతలు వీరే



ఖాదీ మహోత్సవ్ పోటీల్లో విజేతలు

సాక్షి, భీమవరం: స్థానిక పొట్టి శ్రీరాములు మునిసిపల్ గరల్స్ హైస్కూల్లో శనివారం ఎస్‌పీడీ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఖాదీ మహోత్సవ్ పోటీలు నిర్వహించారు. భీమవరం, అత్తిలి, యలమంచిలి, పోడూరు, తాడేపల్లిగూడెం, కాళ్ల, పాలకోడేరు, వీరవాసరం, తణుకు, ఆకివీడు, మొగల్తూరు మండలాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. విజేతల వివరాలను ఏఎంఓ రామకోటేశ్వరరావు విలేకర్లకు తెలిపారు. వక్తృత్వ పోటీలు తెలుగు విభాగంలో బి.కీర్తిజ్ఞాన వర్షిత (జిన్నూరు), ఎస్ లిఖితదుర్గ (కోపల్లె) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో, ఇంగ్లిషు విభాగంలో పి.నవ్యశ్రీ (భీమవరం), ఎస్ ఆనందిత (ఆకివీడు), దుర్గా కామేశ్వరి (పెదతాడేపల్లి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని చెప్పారు. వ్యాసరచన పోటీలు తెలుగు విభాగంలో గుబ్బల మీనాక్షి (మట్లపాలెం), బి.అపరంజి (జిన్నూరు), ప్రథమ, ద్వితీయ, ఇంగ్లిషు విభాగంలో కేవై తేజ (తణుకు), జి.లక్ష్మీనాగశైలజ (దండగర్ర), కె.మౌనికాలక్ష్మి (మత్స్యపురి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని జె.సుధారాణి, శ్రీదేవి, ఏకే మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధన

భీమవరం అర్బన్: భీమవరం మండలం బరువానిపేటలో దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా శనివారం భారీ అన్నసమారాధన ఏర్పాటుచేశారు. కనకదుర్గమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల వంటకాలు తయారు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సుమారు నాలుగు వేల మందికి అన్నసమారాధన నిర్వహించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

కచ్చితమైన ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యం



ఉండిలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు

ఉండి: అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో నూటికి నూరుశాతం కచ్చితమైన ఓటరు జాబితాను తయారు చేయడమే లక్ష్యమని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి,జిల్లా పంచాయితీ అధికారి జీవీకే మల్లిఖార్జునరావు అన్నారు. ఓటరు నమోదు, విడుదలైన ఓటరు జాబితాపై శనివారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, రాజకీయ పార్టీలతో ఎస్ఎస్ఆర్ 2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై చర్చించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ అక్టోబర్ 27 2023 నాటికి ఆకివీడు నియోజకవర్గంలో ఓటర్లు 2,20,864 మంది ఉండగా వారిలో పురుష ఓటర్లు 1,08,235 మంది,మహిళా ఓటర్లు 1,12,627 మంది, థర్డ్ జెండర్ 2 ఓట్లు ఉన్నాయన్నారు. ఉండి మండలంలో 51,566 మంది(పురుషులు 25165,మహిళలు 26401),ఆకివీడు మండలంలో 59132 మంది(పురుషులు 28838,మహిళలు 30293,థర్డ్ జెండర్ 1),కాళ్ళ మండలంలో 55654 మంది(పురుషులు 27548,మహిళలు 28105,థర్డ్ జెండర్ 1),పాలకోడేరు మండలంలో 55654 మంది(పురుషులు 26684,మహిళలు 27828) ఉన్నారని ఆయన తెలిపారు.ఈ వివరాలతో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లో భాగంగా ఓటరుల జాబితాలో ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 9 లోపు తెలియజేయాలన్నారు. డిశంబర్ 26 లోపు డిస్పోసల్ ఆఫ్ క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ చేస్తామన్నారు. జనవరి 5, 2024 నాటికి ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.శ్రీనివాస్, ఎలక్షన్ డీటీ ఎస్వీఎస్ నాయుడు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులపై పోలీస్ స్టేషన్లలో తీవ్ర జాప్యం



మాట్లాడుతున్న జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు బాలకృష్ణ

పాలకోడేరు: ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై పోలీస్ స్టేషన్లలో తీవ్ర జాప్యం చేస్తున్నారని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు పొన్నమండ బాలకృష్ణ అన్నారు. గొరగనమూడి గ్రామ సచివాలయం వద్ద సివిల్స్ రైట్స్ డే ను తహసీల్దార్ షేక్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటర్ కమిటీ సభ్యులు పొన్నమండ బాలకృష్ణ మాట్లాడుతూ సివిల్స్ రైట్స్ డే అనేది ప్రతి మండలంలో 25 నుంచి 30 వరకు ఏదో ఒక గ్రామంలో ఏర్పాటు చేసి అక్కడున్న ప్రజా సమస్యల పైనా, ముఖ్యంగా దళితులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పైన చర్చించాలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు జిల్లాలో 102 నమోదైతే 62 పైచిలుకు కేసులకు నష్టపరిహారం చెల్లించారన్నారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొట్టుముక్కల శివాజీ రాజు, కోరం ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా విషయ సాధన సర్వే పరీక్షలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈఓ ఆర్‌వీ రమణ

ఆకివీడు: విషయ సాధన పరీక్షలు పారదర్శకంగా జరిగే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్‌వీ రమణ విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 3,6,9 తరగతుల విద్యార్థుల విషయ సాధన సర్వేపై జరగనున్న పరీక్షలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమంలో డీఈఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సాధన సర్వే(ఎచీవ్‌మెంట్) 3,6,9 తరగతుల విద్యార్థుల్లో విషయ సాధన సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు ఈ పరీక్షలు నవంబర్ 3న ఎంపిక చేసిన పాఠశాలల్లో నిర్వహిస్తారు. చెప్పారు. పరీక్షలకు పరిశీలకులుగా డిగ్రీ విద్యార్థులు ఉంటారన్నారు. వారికి పరీక్షల నిర్వహణపై తగిన తర్ఫీదును ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనావేసి వారి మేధస్సును బట్టి ఉన్నత బోధన, తదితర వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. మండల స్థాయి కో ఆర్డినేటర్‌లు ఎంఈఓ–1,–2 ఎ.రవీంద్ర, సీతారామయ్య మాట్లాడుతూ మండలంలో 28 పాఠశాలల్లో 48 తరగతులకు పరీక్షా కేంద్ర పరిశీలకులుగా డిగ్రీ విద్యార్థుల్ని నియమించామని చెప్పారు. డిగ్రీ విద్యార్థులు మొత్తం 55 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. నవంబర్ 3న పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమానికి శిక్షకులుగా ఆర్పీలు పురుషోత్తమ్, విక్రమ వ్యవహరించారు.

భారీ వర్షం

భీమవరం అర్బన్: బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా భీమవరం మండలం యనమదుర్రు, దిరుసుమర్రు, కొత్తపూసలమర్రు, గూట్లపాడు, తోకతిప్ప, అనాకోడేరు, కొమరాడ, లోసరి, నాగిడి పాలెం తదితర గ్రామాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. సుమారు మూడు గంటలపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో పల్లపు ప్రాంతాల్లో నీరు చేరింది. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం వల్ల వరి చేలకు తెగులు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రొయ్య, చేపల చెరువులకు వర్షం మేలు చేస్తుందని ఆక్వా రైతులు చెబుతున్నారు. మూడు వారాలు వర్షాలు కురవక పోవడంతో వేసవిని తలిపించిన ఎండలతో ఇబ్బందులు పడుతోన్న ప్రజలు ఈ వర్షంతో ఉపశమనం పొందారు.

కేసుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

సాక్షి, భీమవరం: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిల్‌బుల్ కేసుల పరిష్కారానికి ఈనెల 30 నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్టు ఎస్పీ యు.రవిప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 200 నాన్‌బెయిల్‌బుల్, చెక్‌బౌన్స్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్టు పేర్కొన్నారు. స్పెషల్ డ్రైవ్ లో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొంటారని, నాన్‌బెయిల్‌బుల్ వారంట్స్ ఉంటే కోర్టు ద్వారా పరిష్కారించుకోవాలని ఎస్పీ తెలిపారు.

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించాలి

కాళ్ల: క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే వ్యాధి ముదరకుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ జి.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భీమవరం ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇనికమ్యూనిటీ కాన్సెప్ట్ ఆధ్వర్యంలో కాళ్ల మండలం కోపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శనివారం క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.భువనేశ్వరి, కళాశాల ఉపాధ్యక్షుడు ఎస్వీ రంగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ మురళీకృష్ణంరాజు, హెచ్ఎం నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో జట్టుకు మోగల్లు విద్యార్థుల ఎంపిక

పాలకోడేరు: తాడేపల్లిగూడెంలో శనివారం నిర్వహించిన ఖోఖో ఎంపిక పోటీల్లో మోగల్లు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపికయ్యారని హెచ్ఎం ఎంవీ త్రినాథ్ తెలిపారు. అండర్ 14 విభాగంలో జీవీ భాస్కర్, ఎస్‌డీఎస్ ప్రకాష్, అండర్ 17 విభాగంలో ఎస్‌కెఎస్ ప్రసాద్, వీ.డీ ప్రసాద్ ఎంపికయ్యారని తెలిపారు. తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. విద్యార్థులను సర్పంచ్ ఎం.కృష్ణకుమారి, పీసీ కమిటీ చైర్‌పర్సన్ సీహెచ్ జయంతి, పీడీ వీరమల్లు రాంబాబు తదితరులు అభినందించారు.

ఉండిలో వాల్మీకి జయంతి

ఉండి: మహర్షి వాల్మీకి జయంతిని ఉండి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జేవీ కృష్ణమూర్తి వాల్మీక జీవితాన్ని విద్యార్థులు, యువతకు ఆయన వివరించారు.

వృత్తికి న్యాయం చేస్తే మన్ననలు



పాలకోడేరు పోలీస్ స్టేషన్లో బదిలీపై వెళ్తున్న ఏఎస్సైను సత్కరిస్తున్న దృశ్యం

పాలకోడేరు: కష్టపడి పనిచేసి వృత్తికి న్యాయం చేసినప్పుడే ఏ ఉద్యోగికి అయినా ప్రజా మన్ననలను చూరగొంటారని పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు అన్నారు. ఏఎస్సై పని చేసి బదిలీ అయిన డీవీవీ శ్రీనివాసరావుకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్సై ఇతర సహచరులు డీవీవీను సత్కరించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్లు వెంకటేశులు, అజరయ్య, పోలీసులు భవాని కుమారి, బిజ బాలకృష్ణ, జీవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.